క్రమశిక్షణతో చదువుకోవాలి

కేఎల్ఐ కాల్వ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

● జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

మిడ్జిల్, సెప్టెంబర్ 21: విద్యార్థులు క్రమ శిక్షణతో చదువ్తూని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఎమ్మెల్యే అనిరు ధ్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని దోనూర్, వల్ల భూంపుపల్లి, అయ్యవారిపల్లి, వాడ్యాల, వేముల, మిడ్జిల్, బోయిన్‌పల్లి పాఠశాల విద్యార్థులకు శనివారం స్థానిక నాయకులతో కలసి ఉచితంగా షూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. విద్యార్థులు క్రమతప్పకుండా పాఠశాలకు రావాలన్నారు. అనంతరం పాఠశాల ఆవరణంలో ఉపా ధ్యా యులతో కలసి మొక్కలు నాటారు. అలాగే మున్ననూర్ వద్ద భారీ వర్షాలకు తెగిన కేఎల్ఐ కాల్వ మరమ్మతుల పనులు పరిశీలించారు. కాల్వ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. పంటనష్టం రైతులను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. వాడ్యాల్‌లో మహిళా రైతు మాకు రుణమాఫీ కాలేదని ఎమ్మె ల్యేను కోరగా.. రుణమాఫీ కాని రైతుల వివరాలు సేకరిస్తున్నామని, దసరాలోగా ప్రతిరైతుకూ రుణమాఫీ చేస్తామని సీఎం తెలిపారని గుర్తు చేశారు. అనంతరం అధికారులు, నాయకులు ఎమ్మె ల్యేను సన్మానం చేశారు. కార్యక్రమంలో ఎంఈవో మంజులా డేవి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అల్వాల్‌రెడ్డి, నాయకులు వెంకటయ్య, బాల్‌రెడ్డి, సంపత్‌కుమార్, సాయిలు, గౌస్, మల్లికార్జున్‌రెడ్డి, రాంగౌడ్, నరిసంహ, వెంకటయ్య, శంకర్, శివప్రసాద్, బాబా, బంగారు, జహీంగీర్, పర్వతాలు, మల్లయ్య, తదితరులు ఉన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రొసీడింగ్ పత్రాలను లబ్ధిదారులకు అందజేసున్న ఎమ్మెల్యే జీఎమ్మార్

● ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర, సెప్టెంబర్ 21: అర్హులైన ప్రతి ఙక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం దేవరకద్రలో రాయితీ సిలిండర్ల ప్రొసీడింగ్ పత్రాలను దేవరకద్ర, మిన్గోనిపల్లి, చౌదర్‌పల్లి, పెద్దగోప్లాపూర్, బల్సుపల్లికి చెందిన లబ్ధిదారులకు అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గ నైజింగ్ కార్యదర్శి అరవింద్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మీకాంత్ రెడ్డి, మండలాధ్యక్షుడు అంజిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైద్యసిబ్బంది అందుబాటులో ఉండాలి

వైద్యసిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

● ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఊట్కూర్, సెప్టెంబర్ 21: వైద్యసిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటూ దవా ఖానకు వచ్చే రోగులకు వైద్యసేవలు అందించాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. శనివారం మండలంలోని కొల్లూరు పల్లెదవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవా ఖానలో రోగులకు అందుబాటులో ఉంచిన మందులను పరిశీలించారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందు తున్న మౌలిక సౌకర్యాలను పరిశీలించారు. ప్రభుత్వ బడుల్లో చదు వ్తునే విద్యార్థులకు మెరు గైన విద్యనందించాలని ఉపా ధ్యాయులను కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సమృద్ధి, గోవిందరాజు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Jayappa S/o Kurmanna, age 39 years, Occ: Business, R/o H.No.5-4, SC Colony, Kalwal Village, Narva Mandal, Narayanpet Dist. **Applicant/ Borrower** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential unnumbered open plot, admeasuring 256.66 Sq.Yrds., out of Sy.No.19, situated at Kalwal Village, Narwa Mandal, Narayanpet Dist., which is bounded as under: **East:** Road, **West:** Plot of E.Esappa, **North:** Plot of Sayappa & Musti Narsimha, **South:** Plot of Kattameedi Balappa & Yajramma.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బీసీ విదేశీ విద్యానిధి పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 21 : మహాత్మా జ్యోతిబాపూలే విదేశీ విద్యా నిధి పథకం 2024 సెప్టెంబర్(పాల్ సీజన్) కాలానికి బీసీ, ఈబీసీ అభ్యర్థులు అక్టోబర్ 15వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఇంజి నీరింగ్, మేనేజ్‌మెంట్, ప్యూర్ సైన్స్, అగ్రికల్చర్ సైన్స్, మెడిసిన్, నర్సింగ్, సోషల్ సైన్స్, హ్యూమానిటీస్ రంగాల్లో 60శాతం మార్కులు పొందిన వారు అర్హులన్నారు. OEFL/IELTS & GRE, GMA Tలలో మినిమమ్ స్కోర్ ఉండి, విదేశీ యూనివర్సిటీల్లో ప్రవేశానికి ఆహ్వానం, వీసా పొంది ఉండాలన్నారు. ఇతర వివరాలకు www.telanganaepass.cggg.gov.in/ వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

KIDNY STONES

★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: వైశ్య డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580

NT- 332617

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.

NT-331771-All

BUSINESS OFFER

★మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373.

NT-338751-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

CHANGE OF NAME

★I, K.DURGA, D/o. K.Venkatesh, 19 years, H.No. 18-141, Sanjay Nagar Colony, Nagarkurnool Mandal & Dist., T.S-509 209 (wrong DOB 01-01-2005) shall henceforth be known as KALWALA KANAKA DURGA MAHALAXMI, D/o. Kalwala Venkatesh, 19 years (as per SSC Memo Marks correct DOB: 31-12-2005).

NT-1317

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ఇంటింటి సర్వే ప్రక్రియను పూర్తిచేయాలి

● అదనపు కలెక్టర్ మోహన్‌రావు

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, సెప్టెంబర్ 21: ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే ప్రక్రియను ఈనెల 24వ తేదీ వరకు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మోహన్‌రావు సూచించారు. శనివారం కలెక్ట రేట్‌లో తాసీల్దార్లు, డీటీలు, ఎన్నికల విభాగం సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నిర్దేశిత గడు వ్లో పూర్తి చేసి పారదర్శకంగా ఓటరు జాబితాను రూపొందించాలన్నారు. 2025 జనవరి ఒకటి నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఙక్కరినీ నూతన ఓటర్లుగా నమోదు చేయడం, మర ణించిన ఓటర్ల పేర్లు తొలగించడం వంటి ప్రక్రియ యాప్, రిజిస్టర్‌లో నమోదులు పరిశీలించారు. ఆధార్‌కార్డు, ఫొటోతో సహా ప్రతి ఙక్కరి వివరాలు సక్రమంగా పక్కాగా నమోదు చేయాలని ఆదేశించారు. నమోదులో పొరపాట్లకు తావులేకుండా చూడాలన్నారు. సర్వే చేసిన వివరాలను మొబైల్ యాప్‌లో ఎంట్రీ చేయాలని తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 24వ తేదీ వరకు ఇంటింటి సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని పేర్కొన్నారు. తాసీల్దార్ తన పరి ధిలోని బూత్‌లెవల్ ఆఫీసర్ల పని తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. కొత్త ఓటర్ల నమోదుతోపాటు ఫొటో మార్పు, అడ్రస్ సవరణ తదితర వాటిని పకడ్బం దీగా రూపొందించాలన్నారు. ఫారం-6 నుంచి 8వరకు ఎలాంటి తప్పులు లేకుండా నింపాలన్నారు. డబుల్ ఎంట్రీ ఓటర్లను గుర్తించాలని, సర్వేను సకాలంలో పూర్తి చేయాలని తాసీల్దార్లను ఆదేశించారు. సమావేశంలో మహబూబ్‌నగర్ ఆర్డీవో నవీన్, అర్బన్ తాసీల్దార్ ఘాన్సీరాం, డీటీలు కేసీరెడ్డి, దేవేందర్ పాల్గొన్నారు.

ఓటరు జాబితా రూపకల్పనపై సూచనలిస్తున్న అదనపు కలెక్టర్ మోహన్‌రావు

తెలంగాణ సాధనకు రాజీలేని పోరాటం

● మున్సిపల్ మాజీ చైర్మన్ కేసీ నర్సింహులు
● కొండాలక్ష్మణ్ బాపూజీకి ఘననివాళి

మహ బూబ్‌నగర్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 21: తాను నమ్మిన సిద్ధాంతంతో తెలంగాణ సాధనకు కొండా లక్ష్మణ్ బాపూజీ రాజీలేని పోరాటం చేశారని మహ బూబ్‌నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ కేసీ నర్సింహులు అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా శనివారం జిల్లాకేంద్రంలోని పద్మావతీకాలనీ గ్రీన్ బెల్ట్‌లో కొండా లక్ష్మణ్ విగ్ర హానికి బీఆర్ఎస్ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ బడుగు, బల హీన వర్గాల చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని కొనియాడారు. బాపూజీ మంత్రి పదవిని త్యజించి చరిత్రలో నిలిచారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు రవి కిషన్‌రెడ్డి, శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి వినో ద్‌కుమార్, సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నవకాంత్, సుధాకర్, కిషన్ పవార్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ ఆశయాలను కొనసాగిస్తాం

మహబూ బ్‌నగర్ అర్బన్, సెప్టెంబర్ 21: బడుగు, బలహీనవర్గాల కోసం నిరంతరం శ్రమించిన బాపూజీ ఆశయాలను కొనసా గిస్తామని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌సాగర్ అన్నారు. కొండ లక్ష్మణ్ వర్ధంతి సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని బీసీ సమాజ్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. అలాగే పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని గ్రీన్‌బెల్ట్‌లో కొండా లక్ష్మణ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, రజక సంఘం పురుషోత్తం, దుర్గేశ్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు అనంతరాములు, శంకర్, సత్యనారాయణ, బాలరాజు, లక్ష్మీకాంత్, సుకుమార్, సుభాశ్ తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

ధన్వాడ, సెప్టెంబర్ 21 : పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం భక్త మార్కండేయ స్వామి ఆలయ ప్రాంగణంలో మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు బాలరాజు, లోకేశ్, బాలయ్య, శివాజీ, శ్రీనివాసులు, భాస్కర్, గోపికృష్ణ, నర్సింహులు, సాయిబాబ తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడలో నివాళులర్పిస్తున్న పద్మశాలీలు

గ్రీన్‌బెల్ట్‌లో విగ్రహం ఎదుట నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

యువతి ఆత్మహత్య

మిడ్జిల్, సెప్టెంబర్ 21: తల్లి మందలించిందని మనస్తాపంతో యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకున్నది. గ్రామస్తులు కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన అఖిల(21) ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు, చుట్టు పక్కలవారు వచ్చి 108లో ప్రభుత్వ దవాఖానకు తరలించగా.. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. అఖిల మృతితో కుటుంబలో విషాదం అలుముకుంది.

కుటుంబ కలహాలతో వ్యక్తి..

మూసాపేట, సెప్టెంబర్ 21: అడ్డాకుల మండలంలోని కందూరులో కుటుంబ కలహాలతో వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొన్న ఘటన చోటుచేసుకున్నది. శుక్రవారం ఇంట్లో అందరూ నిద్రిస్తుండగా తిరుపతయ్య(55) ఉరేసుకొని మృతి చెందాడు. శనివారం తెల్లవారు జామున కటుంబ సభ్యులు లేచి చూసేసరికి ఉరేసుకొని మృతిచెంది ఉండడంతో కుటుంబ సభ్యులంతా ఒక్కసారిగా రోధించారు. మృతుడికి భార్య లక్ష్మి, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. ఎస్సై శ్రీనివాసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

తాగిన మైకంలో చెరువులో దిగి..

ఊట్కూర్, సెప్టెంబర్ 21: తాగిన మైకంలో చెరువులో పడి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని పులిమామిడిలో చోటుచేసుకున్నది. స్థానికులు, ఎస్సై కృష్ణం రాజు కథనం మేరకు.. గ్రామానికి చెందిన దాసరి జయరాములు(35) తాగుడుకు బానిసై కొన్నాళ్లుగా కుటుంబ సభ్యులను వేధించేవాడు. శుక్రవారం రాత్రి తాగిన మైకంలో భార్య రాధపై కర్రతో దాడి చేయడంతో డయల్ 100ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు స్పందించి గ్రామానికి చేరుకునేలోగా భర్త స్థానిక పెద్దచెరువు నీటిలోకి దిగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. స్థానికులు తాహెర్, వెంక టేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్ సహకారంతో బాధితుడిని ఒడ్డుకు చేర్చిన పోలీసులు తమ వాహనంలో మక్తల్ దవా ఖానకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఘనటపై శనివారం మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

నేడు ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాల ప్రదానం

పాల మూరు, సెప్టెంబర్ 21: జిల్లా కేంద్రంలోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ భవనంలో ఆదివారం తెలంగాణ మహిళా సాహిత్యా సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏటా విశిష్ట సేవలందిస్తున్న సాహితీ వేత్తలకు కాళోజీ పురస్కారం, పాకాల యశోదారెడ్డి పురస్కారం, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యా యులకు ఉత్తమ పురస్కారాలను అందజేయనున్నట్లు సంస్థ అధ్య క్షురాలు రావూరి వనజ ప్రకటనలో తెలిపారు. ముఖ్యఅతిథిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ పూర్వ అధ్యక్షుడు ఆచార్య కశిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రముఖ కవులు, ఆచార్యులు, సాహితీ వేత్తలు హాజరుకానున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి సాహితీ వేత్తలు, ఉపాధ్యా యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఎస్సీ వర్గీకరణ వెంటనే చేపట్టాలి

మరికల్, సెప్టెంబర్ 21 : సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఇచ్చిన తీర్పును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఆమోదం తెలపాలని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు రాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సూర్యచంద్ర ఫంక్షన్ హాల్‌లో విజ యోత్సవ సభను రాష్ట్ర నాయకులు బాలరాజు, కార్యదర్శి జోగు రామస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల పోరాటానికి సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పునివ్వడం హర్షణీయమన్నారు. తెలుగు రాష్ట్రాల్లో వర్గీకరణ వెంటనే చేప ట్టాలి చర్యలు తీసుకోవాలని కోరారు. అంతకుముందు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు బాలరాజు, నాయకులు వెంకటయ్య, కృష్ణయ్య, బాలకృష్ణ, శివకుమార్, గోపాల్, నర్సింహులు, చెన్నయ్య, ఆంజనేయులు, రాజు, జంగయ్య, రమేశ్, రాము తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అధ్యక్షుడు రాజుమాదిగ

అర్హులందరికీ రుణమాఫీ చేయాలి

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 21 : ప్రభుత్వం అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని బీకేఎస్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని బీకేఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యూరియాను రూ.300 ధరతో నకిలీ బిల్లులతో అమ్ముతున్నారని తమ దృష్టికి వచ్చిందని, ఈ విషయంపై వ్యవసాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. అక్టోబర్ 5వ తేదీన కామారెడ్డిలో జరిగే రాష్ట్ర మహాస భకు రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో బీకేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బాలప్ప, పట్టణ అధ్యక్షుడు వెంకటప్ప, కార్యదర్శి ఆంజ నేయులు యాదవ్, రాఘవరెడ్డి, తిమ్మారెడ్డి, నర్సిం హరెడ్డి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా

ముగిసిన పీజీ సెమిస్టర్-2 పరీక్షలు

మహబూ బ్‌నగర్ విద్యావిభాగం, సెప్టెంబర్ 21: పాలమూరు విశ్వవిద్యాలయం పరిధిలో పీజీ సెమిస్టర్-2 పరీక్షలు శనివారంతో ప్రశాంతంగా ముగిసినట్లు పీయూ పరీక్షల నిర్వహణ అధికారి రాజ్‌కుమార్ తెలిపారు. ఎంఏ తెలుగు, ఆంగ్లం, రాజనీతిశాస్త్రం, సోషల్‌వర్క్, ఎంబీఏ, ఎంసీఏ, ఎంఎస్సీ రసాయనశాస్త్రం, భౌతికశాస్త్రం, సూక్ష్మజీవశాస్త్రం, వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం తదితర సబ్జెక్టుల్లో పరీక్షలు జరిగాయని తెలిపారు. శనివారం ఎనిమిది కేంద్రాల్లో నిర్వహించిన పీజీ, ఎంబీఏ, ఎంసీఏ పరీ క్షలకు మొత్తం 1,873 మందికి అభ్యర్థులకు 1,769మంది హాజరయ్యారు. ముగ్గురిపై చూచిరాత కేసులు నమోదైనట్లు తెలిపారు. పరీ క్ష ల నిర్వహణను చీఫ్ సూపరిం టెండెంట్ చంద్రకిరణ్ తనిఖీ చేశారు. కార్యక్రమాల్లో పీయూ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలను పరిశీలిస్తున్న రాజ్‌కుమార్, చంద్రకిరణ్

సమస్యల పరిష్కారానికి కృషి

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 21 : జిల్లాలో సెర్ఫ్ ఉద్యోగుల సమస్యల సాధన కోసం కృషి చేస్తానని సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సందప్ప అన్నారు. శనివారం జిల్లా సెర్ఫ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం(ఎల్1, ఎల్2) నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్య క్షుడిగా సందప్ప, కార్యదర్శిగా గంగాధర్‌యాదవ్, కోశాధికారిగా సుమతితో కలిపి మొత్తం 11 మంది సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం సంఘం సభ్యులు డీఆర్డీవో మొగులప్పను మర్యాద పూర్వకంగా కలిసారు. కార్యక్రమంలో ఆంజనేయులు, శ్రీనివాస్, కిష్టప్ప, గోపాల్, నర్సింహులు, వెంకటప్ప, అంజప్ప, వసంత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డీఆర్డీవో మొగులప్పతో నూతన కార్యవర్గ సభ్యులు

విద్యార్థులను కులం పేరుతో లెక్కించొద్దు

మక్తల్, సెప్టెంబర్ 21: ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి సంబం ధించి విద్యార్థులను కులం పేరుతో లెక్కించొద్దని అంబేద్కర్ సంఘం, ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం మక్తల్ మండల నోడల్ అధికారి అనిల్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఇలాంటి పద్ధతుల ద్వారా విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచే సమైక్యతా భావన లోపించి వైరుధ్య భావాలు పెంపొందడానికి కారణమవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్య క్షుడు రాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు నాగేశ్, అంబేద్కర్ యువజన సంఘం క్రియాశీలక సభ్యులు నరేశ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ సేవలు విస్తరించాలి

● అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

మహ బూబ్‌నగర్ విద్యావిభాగం, సెప్టెంబర్ 21: గ్రంథాలయాల సేవలు విస్తరించాలని అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డ వద్ద జిల్లా గ్రంథాలయంలో నిర్వహించిన గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశానికి అదనపు కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారు మూల ప్రాంతాల్లో పాఠ శా లు మందిరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్ర గ్రంథాలయం సుందరీకరణ, పిల్లలు, మహిళా గ్రంథాలయంలో సీసీ కెమెరాల ఏర్పాటుపై సమీక్షించారు. గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి మనోజ్, డీఈవో రవీందర్, జిల్లా సమాచార శాఖ ఇన్‌చార్జి, జిల్లా సహాయ సంచాలకుడు వెంక టేశ్వర్లు, వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

లోక్ అదాలత్‌తో సమస్యల పరిష్కారం

నారాయణపేట, సెప్టెంబర్ 21 : జిల్లాలోని నారాయణపేట, కోస్గి కోర్టులలో ఈనెల 28న నిర్వహించే జాతీయ లోక్ అదాల తు కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ యోగేశ్ గౌతమ్ శనివారం ప్రకటనలో తెలిపారు. రాజీపడద గు కేసుల్లో ఉన్నవారు చిన్న, చిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని తెలిపారు. యాక్సిడెంట్, కొట్టుకున్న కేసులు, చీటింగ్, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, దొంగతనాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తదితర కేసులను లోక్ అదాల తో పరిష్కరించుకోవచ్చన్నారు. లోక్ అదాల తు హాజరయ్యే వారు ఆధార్‌కార్డుతో హాజరు కావాలన్నారు.

మొక్కజొన్న@రూ.2,586

జడ్చర్ల, సెప్టెంబర్ 21: బాదేపల్లి వ్యవసాయ మార్కె ట్లో మొక్క జొన్నకు శనివారం రికార్డు ధర పలికింది. శనివారం మార్కెట్‌కు మొక్కజొన్న, వేరుశనగ, జొన్నలు అమ్మకానికి వచ్చాయి. 4,112క్వింటాళ్ల మొక్క జొన్న అమ్మకానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.2,586ధర రాగా కనిష్ఠంగా రూ.1,401, మధ్యస్థంగా రూ.1,681ధర పలికింది. 13క్వింటాళ్ల వేరుశనగ అమ్మకానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.3,811ధర పలికింది. 14క్వింటాళ్ల జొన్నలు అమ్మకానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.2,222ధర పలికింది.

దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట, సెప్టెంబర్ 21 : ప్రభుత్వ యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా స్థాయి సాంస్కృతిక పోటీలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వెంకటేశ్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. జానపద నృత్యం గ్రూపు, జానపద నృత్యం సోలో, జానపద గీతం గ్రూపు, జానపద గీతం సోలో విభాగాల్లో పోటీలు ఉంటాయన్నారు. జిల్లా స్థానికులుగా ఉన్నవారు అర్హులని, పోటీలు జరిగే తేదీ నాటికి 15 నుంచి 19ఏండ్లలోపు వయస్సు ఉండాలన్నారు. జానపద నృత్యం గ్రూపు విభాగంలో పది మందికి ఎక్కువగా ఉండరాదని, సోలో విభాగంలో ఐదుగురికి ఎక్కువగా ఉండరాదన్నారు. గ్రూపు విభాగానికి గరిష్ఠంగా 15 నిమి షాలు, సోలో విభాగానికి ఏడు నిమిషాలు అనుమతి ఉంటుందన్నారు. పోటీల్లో పాల్గొనే వారు తమ పరికరాలు, సామగ్రి, వాయిద్యాలను వెంట తీసుకురావాలని చెప్పారు. పోటీల్లో పాల్గొనే వారికి ఎలాంటి రవాణా భత్యం చెల్లించబడదన్నారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిని వారిని రాష్ట్ర స్థాయికి పంపించడం జరుగుతుందన్నారు. పోటీల్లో పాల